గాంధీజీ ఆశయ సాధనకు సీఎం జగన్ కృషి

- చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు
- వాడవాడలా జాతిపిత జయంతి వేడుకలు



నరసాపురం వైఎస్సార్ సీపీ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న ముదునూరి



పాలకొల్లు మండల పరిషత్ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న ఎంపీపీ చిట్టూరి

నరసాపురం: గాంధీజీ ఆశయాల సాధన దిశగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు అన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో సోమవారం గాంధీ జయంతి ఘనంగా నిర్వహించారు. తొలుత పార్టీ కార్యాలయంలో జాతిపిత విగ్రహానికి ముదునూరి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి ర్యాలీగా వెళ్లి శివాలయం సెంటర్‌లోని గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రసాదరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థను ప్రారంభించడం ద్వారా ప్రతి గ్రామానికి, కుటుంబానికి ప్రభుత్వ పాలన చేరువ చేశారన్నారు. మహాత్ముడు ఆకాంక్ష గ్రామ స్వరాజ్యాన్ని సాధించే దిశగా ప్రయత్నం చేశారన్నారు. అలాగే గాంధీజీ కలలు కన్న పేదరిక నిర్మూలనకు రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని చెప్పారు. గాంధీజీ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి కోరారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి బర్రి శంకరం, చాగంటి సత్యనారాయణ, మత్స్యకార సొసైటీల సంఘం జిల్లా అధ్యక్షుడు అంద్రాజు చల్లారావు, దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ మావూరి సత్యనారాయణ, పార్టీ సీనియర్ నాయకులు వైకేఎస్, కామన బుజ్జి, షేక్ బులిమస్తాన్, కోటిపల్లి దొరయ్య, పప్పుల రామారావు, కౌన్సిలర్లు కావలి నాని, కేసరి రాజు, అడిదల శ్యామల, మల్లాడి శేషవేణి, ద్వారా గంగా భవాని, సిర్రా కాంతమ్మ, సఖినేటిపల్లి సురేష్, కస్తూరి ఇందిరాదేవి, యర్రా శ్రీను, చిట్టూరి కృష్ణ, పతివాడ మార్కెండేయులు పాల్గొన్నారు.

పరిశుభ్రత పాటిద్దాం

పరిశుభ్రత పాటిస్తూ ఆరోగ్య సమాజంలో అందరూ భాగస్వాములం అవుదామని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. గాంధీజీ జయంతి పురస్కరించుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పిలుపులో మేరకు స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని మున్సిపాలిటీ ఆధ్వర్యాన రెండో రోజు సోమవారం కూడా పట్టణంలో నిర్వహించారు. ఎమ్మెల్యే ముదునూరి పాల్గొని రైల్వే స్టేషన్ రోడ్డు కాటన్ పార్కులో చెత్త, పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ దిశగా రాష్ట్ర ప్రభుత్వ అనేక కార్యక్రమాలు చేపడుతుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. అనంతరం పట్టణంలో మున్సిపల్, వైద్యారోగ్యశాఖ సిబ్బంది, వలంటీర్లు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ పట్టణ, మండల అధ్యక్షులు బూసరపు జయ, దొంగ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మహాత్ముల ఆశయాల ఆచరణే నిజమైన నివాళి

యలమంచిలి: మహాత్ముల ఆశయ సాధనకు కృషి చేయడమే మనం వారికిచ్చే అసలైన నివాళి అని ఎంపీపీ రావూరి వెంకటరమణ అన్నారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా సోమవారం మేడపాడు అయ్యప్ప దీక్షా మందిరం వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి ఎస్సై జాజుల విజయ్ నాగ ప్రసాద్‌తో కలసి ఆమె పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ స్వరాజ్యం ద్వారానే దేశాభివృద్ధి సాధ్యమని చెప్పిన గాంధీ మాటలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాటిస్తున్నారన్నారు. గాంధీజీ స్ఫూర్తితోనే రాష్ట్రంలో సచివాలయ వ్యవస్థ ఏర్పాటుచేసి పటిష్టంగా అమలు చేస్తున్నట్లు వివరించారు. ఎస్సై విజయ్ నాగ ప్రసాద్ మాట్లాడుతూ గాంధీ ఆచరించిన శాంతి బాటలో నేటి యువత నడవాలని కోరారు. కార్యక్రమంలో సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్, వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు గుర్రాల వెంకట్రావు, ఉప సర్పంచ్ ముద్దల శ్రీనివాస్, పార్టీ నాయకులు రావూరి వెంకట కోటి మురళీకృష్ణ (బుజ్జి), అడబాల రామ్మోహనరావు, దేగల వెంకటేశ్వరరావు, వర్ధనపు వెంకటేశ్వరరావు, కుక్కల ఆంజనేయులు, గాది వరదయ్య, బాలం రాంబాబు, కుక్కల సూరిబాబు, కుక్కల సుబ్బారావు, కుక్కల సూరయ్య, బాలం అంజిబాబు, ఉండ్రాజవరపు ఆంజనేయులు, కత్తుల సత్యనారాయణ సచివాలయ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

జాతిపితకు నివాళి

పాలకొల్లు అర్బన్: మహాత్మాగాంధీ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎంపీపీ చిట్టూరి కనకలక్ష్మి అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో మహాత్ముని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సంగాని వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ పడవల సునీల్ బాబు, మండల పరిషత్ మాజీ ప్రతిపక్ష నేత చిట్టూరి ఏడుకొండలు, పిల్లి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ కార్యాలయ ఆవరణలో..

పాలకొల్లు వైఎస్సార్ సీపీ కార్యాలయ ఆవరణలో మహాత్మాగాంధీ చిత్రపటానికి పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గాంధీబొమ్మల సెంటర్ వరకు మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యుడు మేకా శేషుబాబు, దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముంతాజ్ పఠాన్, ఏడీ జీసీహెచ్ అప్పారావు, పార్టీ దెందులూరు నియోజకవర్గ పరిశీలకుడు యడ్ల తాతాజీ, యలమంచిలి ఎంపీపీ రావూరి వెంకటరమణ (బుజ్జి), పోడూరు జెడ్పీటీసీ గుంటూరు పెద్దిరాజు, పార్టీ మండల కన్వీనర్లు చందక సత్తిబాబు, ఎం.మైఖేల్‌రాజు, పాతూరి బుచ్చిరాజు, కలిదిండి గణపతి రాజు, గవర, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్లు బొడ్డేటి సూర్యనారాయణ, పెదపాటి పెద్దిరాజు, పార్టీ సీనియర్ నాయకులు ముచ్చర్ల శ్రీరామ్, ఖండవల్లి వాసు, కుంచిలపల్లి వినిస్టన్‌బాబు, పెన్మెత్స ఏసురాజు, కర్రా జయసరిత, చినిమిల్లి గణపతి రావు, ఆలయాల చైర్మన్‌లు జోగి వెంకటేశ్వరరావు, నంబూరు శ్రీగంగా పవన్‌కుమార్, తాళం త్రిమూర్తులు, పార్టీ వార్డు ఇన్‌చార్జ్‌లు పాల్గొన్నారు.

క్లుప్తంగా

నేడు అగర్తిపాలెంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం

పాలకొల్లు అర్బన్: మండలంలోని అగర్తిపాలెం గ్రామ సచివాలయ ఆవరణలో మంగళవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జగనన్న ఆరోగ్య సురక్ష ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సంగాని వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. శిబిరంలో వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) పాల్గొంటారని పేర్కొన్నారు. ఏఎన్ఎం, ఎంఎల్‌హెచ్‌పీ, ఆశా వర్కర్లు సర్వే చేసి గుర్తించిన రోగులంతా శిబిరానికి వచ్చి ప్రత్యేక వైద్య నిపుణులతో పరీక్షలు చేయించుకోవాలని ఎంపీడీవో కోరారు.

వైభవంగా లక్ష్మీగణపతి హోమం



హోమంలో పాల్గొన్న భక్తులు

పాలకొల్లు సెంట్రల్: పంచారామక్షేత్రం శ్రీ క్షీరారామలింగేశ్వరస్వామి ఆలయంలో సోమవారం సంకటహర చతుర్థి సందర్భంగా లక్ష్మీగణపతి హోమం నిర్వహించారు. యాజ్ఞిక బ్రహ్మ మారేపల్లి పేరిశాస్త్రి బ్రహ్మత్వంలో జరిగిన ఈ హోమంలో 19 మంది దంపతులు పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు స్వామివారి శేషవస్త్రం, ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కోరాడ శ్రీనివాసరావు, ఆలయ కార్యనిర్వహణాధికారి యాళ్ల సూర్యనారాయణ, ట్రస్ట్ బోర్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మానవత స్వచ్ఛంద సేవా సంస్థకు విరాళం

పాలకొల్లు సెంట్రల్: మానవత సేవా సంస్థకు పట్టణానికి చెందిన దాత అత్యం ఆదిశేషారావు రూ.25 వేలు విరాళం అందజేశారు. సోమవారం ఆయన తన తల్లిదండ్రులు సుబ్బారావు, కనక కామేశ్వరమ్మ జ్ఞాపకార్థం నగదు అందజేశారు. కార్యక్రమంలో మానవత పట్టణాధ్యక్షుడు ముత్యాల శ్రీనివాస్, కోశాధికారి మద్దాల వాసు, ముత్యాల రామారావు, రేపూరి సూర్యనారాయణ, విన్నకోట వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

అప్పన్నచెరువులో స్వచ్ఛతా హీ సేవ



డస్ట్‌బిన్‌లు పంపిణీ చేసిన దృశ్యం

పోడూరు: గ్రామ పంచాయతీ పంపిణీ చేసిన డస్ట్‌బిన్‌లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ పెదపాటి పెద్దిరాజు పిలుపునిచ్చారు. అప్పన్నచెరువులో సోమవారం స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని పలు ప్రాంతాల్లో పరిసరాలను శుభ్రం చేసి పారిశుధ్య చర్యలు చేపట్టారు. సర్పంచ్ బీరా జ్ఞానకుమారి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు గుమ్మాపు రాంబాబు, పెదపాటి శ్రీను, పంచాయతీ కార్యదర్శి నరేష్, వార్డు మెంబర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

దివ్యాంగుల హక్కులను కాపాడాలి

పెనుగొండ: దివ్యాంగుల సమస్యలను పరిష్కరించి, వారి హక్కులను కాపాడాలని దివ్యాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్యవంశీ అన్నారు. సోమవారం పెనుగొండలో జరిగిన సమితి జిల్లా సదస్సులో మాట్లాడారు. కార్యక్రమంలో వీహెచ్‌పీఎస్ జాతీయ కోర్ కమిటీ కో చైర్మన్ అందేం రాంబాబు, జాతీయ మహిళా అధ్యక్షురాలు సామినేని భవాని చౌదరి, జాతీయ కార్యదర్శి గరిగంటి రజిత, రాష్ట్ర అధ్యక్షుడు అగ్ని చిన్న సుబ్బు, చిట్టిబాబు, చిన్న బుల్లెయ్య, నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

శౌర్య జాగరణ రథయాత్ర



రథయాత్రకు స్వాగతం పలుకుతున్న మహిళలు

యలమంచిలి: విశ్వహిందూ పరిషత్, భజరంగదళ్ సంయుక్త ఆధ్వర్యాన దేశ వ్యాప్తంగా చేపట్టిన శౌర్య జాగరణ రథయాత్ర సోమవారం యలమంచిలి మండలంలో విజయవంతంగా జరిగింది. ఏనుగువానిలంక గ్రామంలో బాడవ రోడ్డు వద్ద ప్రారంభమైన యాత్ర చించినాడ, కలగంపూడి, కాజ, కొంతేరు, అడవిపాలెం, మేడపాడు, శిరగాలపల్లి, కట్టుపాలెం, సంగటిరేవు, సీతమ్మచెరువు, కాంభొట్లపాలెం, గుంపర్రు, ఇలపకుర్రు గ్రామాల మీదుగా దొడ్డిపట్ల చేరుకుంది. రథయాత్రకు మహిళలు హారతులిచ్చి స్వాగతం పలికారు. దొడ్డిపట్లలో బహిరంగ సభ నిర్వహించి హిందూ మత విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో భజరంగదళ్ జిల్లా ఉపాధ్యక్షుడు ముత్యాల చంటి తదితరులు పాల్గొన్నారు.

క్రీడా ప్రాంగణం ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీ చింతా అనురాధ, ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజు

పెనుమంట్ర: మార్టేరు శ్రీ వేణుగోపాలస్వామి ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణం ప్రహరీ నిర్మాణానికి సోమవారం రాత్రి అమలాపురం ఎంపీ చింతా అనురాధ శంకుస్థాపన చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. స్థానిక ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు కృషితో ప్రహరీ నిర్మాణానికి జిల్లా పరిషత్ నిధులు రూ.19 లక్షలు కేటాయించారు. ఎమ్మెల్యే అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గంటా పద్మశ్రీ, పెనుగొండ ఏఎంసీ చైర్‌పర్సన్ వెలగల వెంకటరమణ, ఎంపీపీ కర్రి వెంకటనారాయణ రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు కర్రి గౌరీ సుభాషిణి, మార్టేరు, నెగ్గిపూడి సర్పంచ్‌లు మట్టా కుమారి రాము, మామిడిశెట్టి ధనలక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు గుడిమెట్ల లక్ష్మణరెడ్డి, కర్రి అనురాధ జోగిరెడ్డి, పెనుగొండ లక్ష్మి, సొసైటీ అధ్యక్షుడు అల్లం భాస్కరరెడ్డి, ఉప సర్పంచ్ కర్రి వేణుబాబు, అల్లం సాయిరెడ్డి, కీర్తి కనకయ్య పాల్గొన్నారు.

గాంధీ ఆశయాలు నెరవేర్చిన సీఎం జగన్



తూర్పుపాలెంలో గాంధీ, శాస్త్రి చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

పెనుగొండ: జాతిపిత మహాత్మాగాంధీ కలలు గన్న గ్రామ స్వరాజ్యాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్థాపించారని మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. సోమవారం తూర్పుపాలెంలో జాతిపిత మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రిల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గాంధీ ఆశయాలు నెరవేర్చడానికి పాలనను ప్రజల చెంతకు చేర్చిన ఏకైక సీఎం జగన్ మాత్రమేనన్నారు. ప్రతి ఒక్కరూ గాంధీ బాటలో నడిచి శాంతి యుత సమాజ నిర్మాణానికి పాటు పడాలన్నారు. కార్యక్రమంలో పోడూరు జెడ్పీటీసీ గుంటూరి పెద్దిరాజు, పెనుమంట్ర ఎంపీపీ కేవీఎన్ నారాయణ రెడ్డి(వాసు), నడిపూడి సొసైటీ అధ్యక్షుడు కేశవరపు గణపతి, ఉప సర్పంచ్ పూరిళ్ల శ్రీను, మండల కన్వీనరు నల్లిమిల్లి బాబిరెడ్డి, పార్టీ నాయకులు పోడూరి సాయిబాబా, చిన్నం రామిరెడ్డి, సరేళ్ల లాజరస్, గుబ్బల వీర బ్రహ్మం, మేడిచర్ల పండులు పాల్గొన్నారు. మండలంలో సర్పంచ్‌లు నక్కా శ్యామలా సోనీ, దండు పద్మావతి, పిల్లి అనంతలక్ష్మి, దంపనబోయిన రూపవతి, కాసాని విజయలక్ష్మి, నల్లూరి సత్యనారాయణ, మాకినీడికోట సత్యనారాయణ, తోట వెంకట సత్యనాగరత్నం, కడలి బేబీ అన్నపూర్ణ, యర్రంశెట్టి బుజ్జి పాల్గొన్నారు.

ఆచంట మండలంలో..

మండలంలోని కొడమంచిలిలో జరిగిన కార్యక్రమంలో జాతిపిత గాంధీకి ఘనంగా నివాళులర్పించారు. మండలంలో ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో ఆచంట సర్పంచ్ కోట సరోజనీ వెంకటేశ్వరరావు, ఆచంట మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారాం, సర్పంచ్‌లు గణేషుల శేషవేణి, బోడపాటి బుల్లియ్య, జక్కంశెట్టి చంటి, జక్కంశెట్టి శ్రీరాములు, విజయలక్ష్మి పాల్గొన్నారు.

జాతిపితను ఆదర్శంగా తీసుకోవాలి

పోడూరు: కొమ్ముచిక్కాల మెయిన్ స్కూల్ ఆవరణలో సోమవారం శ్రీ కనకదుర్గ శ్రీ వాసవి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యాన గాంధీ జయంతి ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలోని గాంధీజీ విగ్రహానికి సంస్థ అధ్యక్షుడు బేతాళం సూర్యనారాయణ, గొట్టుముక్కల సూర్యనారాయణరాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధీజీ ఆశయాలు, స్వాతంత్ర్యం కోసం ఆయన చేసిన త్యాగాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం సేవా సంస్థ ఆధ్వర్యంలో గ్రామంలోని పలువురు పేద మహిళలకు చీరలు అందజేశారు. కార్యక్రమంలో గుడాల ప్రసాద్, నార్కెడిమిల్లి మోహనకుమార్, యరకరాజు అప్పలరాజు పాల్గొన్నారు.

పాలకొల్లులో..

పాలకొల్లు సెంట్రల్: పట్టణంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపంలో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సంఘ అధ్యక్ష, కార్యదర్శులు మామిడి వెంకటేశ్వరరావు, రేపాక ప్రవీణ్ భాను తదితరులు పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో యడ్ల శివాజీ, షేక్ మహబూబ్ జానీ, వర్ధనపు కాసు పాల్గొన్నారు. కాపు వనిత క్లబ్ ఆధ్వర్యాన లాల్ బహదూర్ శాస్త్రి, మహాత్మా గాంధీ జయంతి పురస్కరించుకుని రాహుల్ వృద్ధాశ్రమంలో, యాచకులకు పండ్లు పంపిణీ చేశారు. క్లబ్ అధ్యక్షుడు మంగిన అరుణ, సెక్రటరీ యామన విజయలక్ష్మి పాల్గొన్నారు.

నేత బజార్ల ఏర్పాటు

పెనుగొండ: రాష్ట్రంలోని అన్ని ప్రముఖ నగరాల్లో జాతీయ చేనేత ఐక్యవేదిక ఆధ్వర్యాన నేత బజార్లు ఏర్పాటు చేయనున్నట్లు జాతీయ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు అల్లాడ సూర్య భాస్కరరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రముఖ నగరాల్లో 50 నుంచి 60 స్టాల్స్ ఒక్కొక్క నెలలో ఒక్కో నగరంలో 15 నుంచి 20 రోజులు పాటు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. నేత కార్మికులు తయారు చేసిన వస్త్రాలు నేత బజార్‌లో విక్రయించుకోవచ్చునన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

ఖైదీలు ఉచిత న్యాయ సహాయం పొందొచ్చు



నరసాపురం సబ్ జైలు వద్ద గాంధీజీ విగ్రహానికి పూలమాల వేస్తున్న 10వ అదనపు జిల్లా జడ్జి పి.విజయదుర్గ

నరసాపురం: రిమాండ్ ఖైదీలు ఉచిత న్యాయ సహాయం పొందవచ్చని నరసాపురం 10వ అదనపు జిల్లా జడ్జి పి.విజయదుర్గ సూచించారు. సోమవారం గాంధీ జయంతి, ఖైదీల సంక్షేమ దినోత్సవం పురస్కరించుకుని స్థానిక సబ్ జైలులో నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సులో ఆమె మాట్లాడుతూ జైలులో ఖైదీల సంక్షేమానికి ఎలాంటి లోటుపాట్లు లేకుండా చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. ఆర్థిక స్తోమతలేని రిమాండ్ ఖైదీలకు బెయిల్, ఇతర సహాయం కోసం ఉచితంగా న్యాయవాది సహాయం చేస్తారన్నారు. ప్రతి ఒక్కరూ సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి వై.శ్రీనివాసరావు, జూనియర్ సివిల్ జడ్జి కె.శ్రీనివాస్, జైలు సూపరింటెండెంట్ టి.అప్పారావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చల్లా దానయ్య నాయుడు, న్యాయవాదులు పాల్గొన్నారు.

బీజీబీఎస్ మహిళా కళాశాలలో..

బీజీబీఎస్ మహిళా కళాశాలలో గాంధీ జయంతి నిర్వహించారు. కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ నూలి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ సి.నీరజ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కో–ఆర్డినేటర్ కె.రజనీకుమారి తదితరులు పాల్గొన్నారు. వైఎన్ కళాశాలలో గాంధీ అధ్యయన కేంద్రం ఆధ్వర్యాన గాంధీ జయంతి వేడుక నిర్వహించారు. కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డాక్టర్ చినిమిల్లి సత్యనారాయణ పాల్గొన్నారు. కళాశాలలో 7 ఆంధ్రా నేవల్ యూనిట్ ఆధ్వర్యాన మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ కె.వెంకటేశ్వరరావు అధ్యక్షతన వేడుక జరిగింది.

నడిపూడి గ్రామాభివృద్ధికి కృషి

వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు



తూర్పుపాలెంలో సచివాలయ ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలిస్తున్న శ్రీరంగనాథరాజు

పెనుగొండ: నడిపూడిలో ఇప్పటికే డ్రెయిన్లు, రహదారుల పనులు చేపట్టినట్లు, గ్రామ సమగ్రాభివృద్ధికి మరింత కృషి చేయనున్నట్లు మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు తెలిపారు. సోమవారం తూర్పుపాలెంలో నడిపూడి సంఘాల నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కమ్యూనిటీ భవన నిర్మాణానికి నిధుల మంజూరుకు భరోసా ఇచ్చారు. త్వరలోనే నిర్మాణం చేపట్టమని సూచించారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు కేశవరపు గణపతి, ఉప సర్పంచ్ పూరిళ్ల శ్రీను, ఆయా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ప్రారంభోత్సవ ఏర్పాట్లు పరిశీలన

మంగళవారం ఆచంట, పెనుమంట్ర, పోడూరు మండలాల్లో రూ.7.50 లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవం నిర్వహించనుడటంతో మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు సోమవారం ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో పోడూరు జెడ్పీటీసీ గుంటూరి పెద్దిరాజు, పెనుమంట్ర ఎంపీపీ కేవీఎన్ నారాయణ రెడ్డి(వాసు), ఆచంట ఏఎంసీ వైస్ చైర్మన్ గుబ్బల వీర బ్రహ్మం, వైఎస్సార్ సీపీ నాయకులు పాలసత్తి రామిరెడ్డి(రాజా), మేడిచర్ల పండు, శ్రీనివాస రెడ్డి, మురళీ రెడ్డి పాల్గొన్నారు.

పెనుమంట్రలో అభివృద్ధి పరవళ్లు



కొయ్యేటిపాడులో రూ. 21.08 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం



వెలగలేరులో రూ.58 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు, డ్రెయిన్లు

నేడు ప్రారంభోత్సవాల పండగ

పెనుమంట్ర: మండలంలోని ఆరు గ్రామాల్లో రూ.3 కోట్లతో నిర్మించిన పలు భవనాలు, సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రెయిన్‌ల అభివృద్ధి పనులను ఈనెల 3వ తేదీ మంగళవారం ప్రారంభించనున్నట్లు పెనుమంట్ర మండల ఎంపీపీ కర్రి వెంకట నారాయణరెడ్డి తెలిపారు. మాజీ మంత్రి, స్థానిక శాసన సభ్యుడు చెరుకువాడ శ్రీరంగనాధరాజు అధ్యక్షతన ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగే ఈ ప్రారంభోత్స కార్యక్రమాల్లో రాజంపేట, అమలాపురం పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిధున్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, శాసన మండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు, శాసన మండలి సభ్యులు కుడిపూడి సూర్యనారాయణ, వంకా రవీంద్రనాథ్, రాష్ట్ర శెట్టి బలిజ కార్పొరేషన్ చైర్మన్ గుబ్బల తమ్మయ్య, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గంటా పద్మశ్రీ, రాజమహేంద్రవరం రుడా చైర్‌పర్సన్, ఆచంట నియోజకవర్గ పరిశీలకులు మేడపాటి షర్మిలారెడ్డి, ముఖ్యఅతిధులుగా హాజరుకానున్నారని తెలిపారు. ఆలమూరులో నాగార్జున్ కన్‌స్ట్రక్షన్స్ సహకారంతో రూ. 27.05 లక్షలతో నిర్మించిన ఆసుపత్రి అదనపు భవన నిర్మాణం, కొయ్యేటిపాడులో రూ.17.05 లక్షలతో నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాన్ని, రూ.21.08 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని, రూ.20 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను, సత్యవరంలో రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని, నెగ్గిపూడిలో రూ.21.08 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్ర భవనాన్ని, వెలగలేరులో రూ.58 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్లను, అండర్ గ్రౌండ్ సిమెంట్ డ్రెయిన్‌లను, మార్టేరు- ఆచంట రోడ్డులో రూ. 22.95 లక్షలతో నిర్మించిన ఆర్టీసీ బస్ షెల్టర్, షాపింగ్ కాంప్లెక్స్ భవనాలు, పాలకొల్లు, అత్తిలి, పెనుగొండ రోడ్లలో భారతీయ విద్యా భవన్స్ సహకారంతో చెరుకువాడ శ్రీరంగనాధరాజు నిర్మించిన మూడు బస్ షెల్టర్‌లను ప్రారంభిస్తారని తెలిపారు. ఆయా గ్రామ సర్పంచ్‌ల అధ్యక్షతన స్థానిక ప్రజాప్రతినిధులు, సొసైటీ అధ్యక్షులు, వైఎస్సార్ సీపీ శ్రేణులు పాల్గొంటారని తెలిపారు.

మానవత నూతన శాంతి రథం ప్రారంభం

పెనుగొండ: మానవత స్వచ్ఛంద సంస్థ సేవా ఆధ్వర్యాన రూ.11 లక్షల వ్యయంతో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన నూతన శాంతి రథాన్ని ఎస్వీకేపీ అండ్ డాక్టర్ కేఎస్ రాజు కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్, మానవత గౌరవ డైరక్టర్ డాక్టర్ కె.రామచంద్రరాజు ప్రారంభించారు. కళాశాల ఆవరణలో పెనుగొండ, పెనుమంట్ర, ఆచంట మండలాల మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ప్రాంతీయ సమావేశం నిర్వహించారు. 12 ఏళ్ల క్రితం ఓడూరు గ్రామానికి చెందిన పీవీఎస్ఎస్‌బీఆర్కే వర్మ బహూకరించిన శాంతి రథం పాడై పోవడంతో దాతల సహకారంతో కొత్త శాంతి రథం సమకూర్చినట్లు మానవత సంస్థ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కెరీర్ గైడెన్స్ కన్వీనర్ డాక్టర్ కోడూరి రాధా పుష్పవతి, జిల్లా కార్యదర్శి కొత్త సత్యనారాయణ మూర్తి, జిల్లా కోశాధికారి గొల్లపూడి వెంకటరత్నం, పెనుగొండ అధ్యక్షుడు నేమాని శ్రీనివాస్, రీజినల్ కో ఆర్డినేటర్ కర్రి నరేంద్ర రెడ్డి, విజయరాజు, అడిగర్ల నరసింహమూర్తి, బచ్చు లక్ష్మీనరసింహమూర్తి ల్గొన్నారు.

భవిష్యత్తు తరాలకు గాంధీజీయే ఆదర్శం

నరసాపురం రూరల్: భవిష్యత్తు తరాలకు గాంధీజీయే ఆదర్శమని, ప్రపంచ శాంతికి, మానవ మనుగడకు గాంధీ సిద్ధాంతాలే శరణ్యమని యర్రంశెట్టివారిపాలెం గ్రామ సర్పంచ్ నాగముత్యమాంబ అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని స్థానిక సచివాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. గాంధీజీ విలువలను ఆయన అహింసా సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలన్నారు. అంతర్జాతీయంగా గాంధీ సిద్ధాంతాలకున్న ప్రాధాన్యత మూలంగానే గాంధీ జయంతిని అంతర్జాతీయ అహింసా దినోత్సవంగా ప్రకటించి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తొలుత గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన గ్రామసభలో పలు విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమాన్ని పురస్కరించుకుని ప్రతి ఇంటికీ తడి, పొడి చెత్తను వేర్వేరుగా వేసేందుకు చెత్త బుట్టలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ యర్రంశెట్టి బాబులు, ఎంపీటీసీ ఆకన శ్రీదేవి, వార్డు మెంబర్లు, సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఐఎల్‌టీసీలో..

అంతర్జాతీయ లేస్ ట్రేడ్ సెంటర్‌లో హస్తకళల ఎగుమతి ప్రోత్సాహక సంస్థ దక్షిణాది రాష్ట్రాల సంచాలకుడు కలవకొలను నాగ తులసీరావు గాంధీకి నివాళులర్పించారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ట్రేడ్ సెంటర్ ప్రాంగణాన్ని శుభ్రం చేశారు. అనంతరం పేదలకు ఆహార పొట్లాలను పంపిణీ చేశారు.

గెలుపోటములను సమానంగా స్వీకరించాలి



పసలదీవిలో క్రికెట్ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన జట్టుకు బహుమతిని అందిస్తున్న దృశ్యం

నరసాపురం రూరల్: గణేష్ ఉత్సవాలను పురస్కరించుకుని గత మూడు రోజులుగా పసలదీవి గ్రామంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలు ఆదివారం ముగిసాయి. వినాయక చవితి యూత్ కమిటీ ఆధ్వర్యాన జరిగిన ఈ పోటీల్లో చివరి మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగింది. ప్రథమ స్థానంలో నిలిచిన వరసిద్ధి వినాయక జట్టుకు రూ.5వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన శ్రీకనకదుర్గ టీమ్‌కు రూ.3వేలు, తృతీయ స్థానంలో నిలిచిన సాఫ్ట్‌వేర్ టీమ్‌కు రూ.2వేలు నగదు బహుమతులను అందజేశారు. మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్‌గా పులపర్తి అఖిల్ నిలిచారు. ఈ సందర్భంగా పలువురు పెద్దలు మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించాలన్నారు. కార్యక్రమంలో కొట్టు వెంకట్రావు, పులపర్తి త్రిమూర్తులు, కొట్టు రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.